ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.09.2026 సమయం: 15.00 గంటలు

ముఖ్యాంశాలు

1. గత 12 ఏళ్లలో పర్యావరణానికి సంబంధించిన ప్రతి రంగంలోనూ భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

2. 20వ రోజ్‌గార్ మేళాలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలలో కొత్తగా నియమితులైన యువతకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మదధ్యాహ్నం నియామక పత్రాలను అందజేశారు.

3. విమానయాన రంగంలో భారత్ ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

4. 20వ ఆసియా క్రీడలు ఈ మధ్యాహ్నం జపాన్‌లో ప్రారంభమవుతాయి.

**DAY PM ROZGAR MELA**

20వ రోజ్‌గార్ మేళాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు 51 వేలకు పైగా నియామక పత్రాలను దృశ్య మాధ్యమం ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశ యువతకు కొత్త అవకాశ మార్గాలను తెరుస్తున్నాయని అన్నారు. ఈ వాణిజ్య ఒప్పందాలు దేశంలోని పారిశ్రామికవేత్తలకు కొత్త భాగస్వామ్యాలకు, మార్కెట్లకు మార్గం సుగమం చేస్తాయని, యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు. దేశ యువత ప్రతిభ, నైపుణ్యాలు యావత్ ప్రపంచ విశ్వాసాన్ని గెలుచుకున్నాయని ప్రధాన మంత్రి అన్నారు.

**BYTE**

కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... రోజ్‌గార్ మేళా ద్వారా ఉపాధి కల్పనలో పారదర్శకతతో పాటు ప్రభుత్వ నియామకాలలో గణనీయమైన పెరుగుదల ఉందని అన్నారు. 3 ప్రధాన కేంద్ర నియామక సంస్థలైన UPSC, SSC, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారా యూపీఏ ప్రభుత్వ హయాంలో 7 లక్షల 22 వేల నియామకాలు జరగ్గా, నా ప్రభుత్వ పదేళ్ల హయాంలో దాదాపు 10 లక్షల 96 వేల నియామకాలు జరిగాయని తెలిపారు. నియామక వ్యవస్థను మెరుగుపరిచేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు మంత్రి చెప్పారు.

**NSD**

**PM - ENVIRONMENT CONFERENCE**

తలసరి కార్బన్ ఉద్గారాలలో భారత్ వాటా ప్రపంచ సగటులో సగం కంటే తక్కువగా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు ప్రారంభమైన పర్యావరణం, వాతావరణ గతిశీలత భవిష్యత్తుపై అంతర్జాతీయ సదస్సును ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడుతూ... కార్బన్ ఉద్గారాల విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలను తరచుగా అన్యాయంగా బాధ్యులను చేస్తున్నారని అన్నారు. పారిస్‌లో జరిగిన COP-21 శిఖరాగ్ర సమావేశంలో చేసిన ప్రతిజ్ఞలను ముందుగానే విజయవంతంగా నెరవేర్చిన ఏకైక G-20 దేశం భారత్ అని ఉద్ఘాటించారు. గత 12 ఏళ్లలో పర్యావరణానికి సంబంధించిన ప్రతి రంగంలోనూ భారత్ అసాధారణ పురోగతి సాధించిందని ప్రధాన మంత్రి తెలిపారు. అంతర్జాతీయ సౌర కూటమి, అంతర్జాతీయ జీవ ఇంధనాల కూటమి, మిషన్ LiFE, తదితర కార్యక్రమాల ద్వారా భారత్ ప్రపంచంతో కలిసి పనిచేస్తూ పర్యావరణ పరిరక్షణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని చెప్పారు. పునరుత్పాదక ఇంధనంపై భారత్ ప్రధానంగా దృష్టి సారించిందని, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించిందని ప్రధాన మంత్రి తెలిపారు.

**Byte - Narendra Modi**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ... అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగుపరచడం, అలాగే

జీవుల పట్ల దయ కలిగి ఉండటం ప్రతి పౌరుడి ప్రాథమిక విధి అని చెప్పారు. భారతదేశ రాజ్యాంగం కేవలం ఒక రాజకీయ పత్రం మాత్రమే కాదని, గత, వర్తమాన, భవిష్యత్ తరాల పట్ల ఒక నైతిక నిబద్ధత అని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రస్తుతం భారత్ స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో శిలాజ ఇంధనేతర వనరుల వాటా 54 శాతానికి పైగా ఉందని, ఇది మునుపటి లక్ష్యాన్ని అధిగమించిందని తెలిపారు. పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో భారత్ ప్రపంచంలో మూడవ స్థానంలో ఉందని, ప్రపంచంలో రెండవ అతిపెద్ద సౌర వృద్ధి మార్కెట్ అని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**RURAL DEVELOPMENT-DDU GKY 2.0**

దీన్ దయాళ్ ఉపాధ్యాయ-గ్రామీణ కౌశల్య యోజన - 2.0 కింద వచ్చే నెల నుంచి పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని సుమారు 34 వేల మంది గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తామని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మొదటి దశలో బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు సహా 14 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో శిక్షణా బృందాల ప్రారంభానికి సంబంధించిన సన్నద్ధతను సమీక్షించినట్లు తెలిపింది. వచ్చే ఏడాది డిసెంబర్ 31 నాటికి 3 లక్షల 57 వేల మందికి పైగా గ్రామీణ యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**SITHARAMAN FINANCE CONFERENCE**

వికసిత్ భారత్ దిశగా భారతదేశ ప్రయాణానికి నిధులు సమకూర్చడం అనే అంశంపై న్యూఢిల్లీలో జరుగుతున్న సదస్సుకు నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హాజరయ్యారు. ఈ సదస్సులో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు, ఆర్థిక కార్యదర్శులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు, కేంద్ర రాష్ట్రాల మధ్య విధానపరమైన పరస్పర సహకారంపై దృష్టి సారిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపింది. ఇది వికసిత్ భారత్ దిశగా దేశ అభివృద్ధి ప్రయాణంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లు, విధాన ప్రాధాన్యతలపై

చర్చించేందుకు, విద్యాపరమైన పటిష్టతను, పెంచేందుకు తోడ్పడుతుందని పేర్కొంది.. ఈ సదస్సుకు అస్సాం, ఢిల్లీ, గోవా, కేరళం, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అరుణాచల్ ప్రదేశ్, బిహార్, ఒడిశా రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు.

**NSD**

**REV HAL AIRCRAFT - RAJNATH**

ప్రభుత్వ రంగ విమానయాన తయారీ సంస్థ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నిన్న బెంగళూరులో రెండు తేలికపాటి యుద్ధ విమానాలు, తేజస్ ఫైనల్ ఆపరేషనల్ క్లియరెన్స్ పొందిన రెండు సీట్ల శిక్షణా విమానాలను భారత వైమానిక దళానికి అప్పగించింది. ఈ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. HAL తొలి HTT-40 ప్రాథమిక శిక్షణా విమానాన్ని కూడా భారత వైమానిక దళానికి అందించింది. రక్షణ మంత్రి ఈ విమానానికి 'అంకుర్' అని నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి మాట్లాడుతూ... విమానయాన సాంకేతికతలో మరింత స్వయం సమృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ రంగంలో భారత్ ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రక్షణ, పౌర విమానయాన సాంకేతికతలను స్వదేశీకరించడానికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ చేస్తున్న ప్రయత్నాలను మంత్రి అభినందించారు.

**NSD**

**INDIA - RED SEA**

ఎర్ర సముద్ర ప్రాంతంలో తీవ్రమవుతున్న అనిశ్చితిపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... పౌరులు, ఆర్థిక ఆస్తులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడులు సహా సౌదీ అరేబియా సార్వభౌమ భూభాగంపై జరిగిన దాడులను ఖండించారు. పవిత్ర నగరమైన మక్కాపై దాడి చేసేందుకు యత్నించిన అనంతరం భారత్ ఒక ప్రకటన జారీ చేసిందని కూడా రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

**NSD**

**IND -UAE**

ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వాన్ని ప్రోత్సహించే దిశగా సహకారం, సమన్వయంతో ముందుకు సాగుతామని భారత్, యూఏఈలు పునరుద్ఘాటించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకతో UAE అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ నిన్న ఫోన్ లో సంభాషించారు. పశ్చిమాసియాలోని పరిణామాలపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఇంధనం, రక్షణ, సాంకేతికత, పెట్టుబడులు, ఆరోగ్యం తదితర రంగాలతో భారత్-యూఏఈ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కొత్త చర్యలపై వారు చర్చించారు. బ్రిక్స్ అధ్యక్ష పదవిని విజయవంతంగా పూర్తి చేసినందుకు నరేంద్ర మోదీకి UAE అధ్యక్షుడు అభినందనలు తెలిపారు.

**NSD**

**ASIAN GAMES**

20వ ఆసియా క్రీడలు ఈ మధ్యాహ్నం జపాన్‌లోని ఐచి-నగోయాలోని పలోమా మిజుహో స్టేడియంలో ప్రారంభమవుతాయి. ఈ ప్రారంభోత్సవంలో రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత మను భాకర్, షాట్‌పుటర్ తజిందర్‌పాల్ సింగ్ తూర్ భారతదేశ పతాకధారులుగా వ్యవహరిస్తారు. ఈరోజు నుండి అక్టోబర్ 4 వరకు జరిగే ఈ ఆసియా క్రీడలు కొనసాగుతాయి. ఇందులో భాగంగా జరిగే 37 క్రీడలలో 500 మందికి పైగా భారతీయ అథ్లెట్లు పోటీపడనున్నారు.

**NSD**

**IMD WEATHER**

అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కేరళం, మాహేలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, కర్ణాటక, లక్షద్వీప్ లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**TRUMP-RUSSIA SANCTION**

రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. ఏడాదికి పైగా చర్చల్లో ఉన్న ఈ బిల్లు, సెనేట్‌లో 86-11, ప్రతినిధుల సభలో 262-159 ఓట్ల భారీ ద్వైపాక్షిక మెజారిటీతో ఆమోదం పొందింది. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు అవసరమైన వనరులను అందకుండా చేయడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం.

**NSD**

**ASSAM ZUBEEN ANNIVERSARY**

ప్రముఖ అస్సాం గాయకుడు, సంగీత స్వరకర్త, సాంస్కృతికవేత్త - జుబీన్ గార్గ్ మొదటి వర్ధంతిని పురస్కరించుకుని నేడు ఆ రాష్ట్రం ఈరోజు ఆయనను స్మరించుకుంటోంది. తన సంగీతంతో లక్షలాది మంది ప్రజల హృదయాలను గెలుచుకున్న జుబీన్ గార్గ్ కు నివాళులర్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు జుబీన్ దివస్‌ను కూడా పాటిస్తున్నారు. తన 33 ఏళ్ల సంగీత ప్రస్థానంలో, జుబీన్ గార్గ్ దాదాపు 40 భాషలు, మాండలికాలలో 40 వేలకు పైగా పాటలను రికార్డ్ చేశారు.

**NSD**

**SANJIO DP-I 19.09.2026**

**DAY PM-ROZGAR MELA**

Prime Minister Narendra Modi today distributed more than 51 thousand appointment letters to newly appointed youth in various Government Organisations at the 20th Rozgar Mela this afternoon through video conferencing. Speaking on the occasion, Mr Modi said that free trade agreements are opening new doors of opportunity for the country's youth. He said, such trade agreements pave the way for new partnerships and markets for country's entrepreneurs, and create new career possibilities for the youth. He said, the talent and skills of country's youth have won the trust of the entire world.

**(Byte - Narendra Modi)**

On the occasion, Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh said that an assessment of employment generation and recruitment through Rozgar Mela has shown that there has been a significant increase in government appointments, along with the greater transparency. He said that nearly ten lakh 96 thousand appointments were made during the ten years of the NDA government as

compared to seven lakh 22 thousand appointments during UPA government through three major central recruitment agencies - Union Public Service Commission, the Staff Selection Commission and the Railway Recruitment Boards. The Minister said several measures have been taken to improve the recruitment system.

(**Byte - Dr Jitendra Singh)**

The 20th Rozgar Mela was held at 45 locations across the country. The newly recruited candidates will be joining various Ministries and Departments of the Government of India including, Ministries of Finance, Railways, Home Affairs, Health and Family Welfare, and Defence among others. With the 20th Rozgar Mela, a total of about 12 lakh 75 thousand youths have received appointment letters. The Rozgar Mela reflects the Government's continued focus on creating employment opportunities for the youth and ensuring their greater participation in the country's development journey.

**<><>AKSHIT/PHONE/DIPENDRA/1255**

**SANJIO DP-I**

**19.09.2026**

**PM - ENVIRONMENT CONFERENCE**

Prime Minister Narendra Modi has said that India's contribution to per capita carbon emissions is less than half of global average. Inaugurating the International Conference on the Future of Environment and Climate Dynamics in New Delhi today, Mr Modi said that developing countries have often been unfairly held responsible for carbon emissions. He highlighted that India is the only country in the G-20 that has successfully fulfilled the commitments made at the COP-21 Summit in Paris ahead of schedule. The Prime Minister said, over the past twelve years, India has made extraordinary progress in every field related to the environment.

**(Byte - Narendra Modi)**

Prime Minister Modi said India is working with the rest of the world and setting new standards for environmental protection through initiatives such as the International Solar Alliance, Global Biofuels Alliance, International Big Cat Alliance and Mission LiFE. Mr Modi said that over the past twelve years, India has made extraordinary progress in every field related to the environment. The Prime Minister said, India's major focus has been on renewable energy, and played a significant role in

environmental protection.

**(Byte - Narendra Modi)**

Prime Minister Modi said that India is rapidly working in areas like clean mobility and green hydrogen today. He highlighted that India's wind energy capacity has witnessed three times growth in the last 12 years. Mr Modi emphasized that new India is also focusing on nuclear energy generation.

**(Byte - Narendra Modi)**

On the occasion, Chief Justice of India, Surya Kant said that the idea of preserving the Earth existed in the country much before the emergence of environmental tribunals, regulatory mechanisms and compliance frameworks. He underlined the importance of the fundamental duty of every citizen to protect and improve the natural environment, including forests, lakes, rivers and wildlife, and to have compassion for living creatures. The Chief Justice said that India's Constitution is not merely a political document but also a moral commitment towards past, present and future generations.

**(Byte - Surya Kant)**

Speaking on the occasion, Environment, Forest and Climate Change Minister Bhupender Yadav said that India’s approach to environmental responsibility is deeply rooted in its ancient civilizational ethos, which regards the Earth not as a possession but as a shared inheritance and a sacred trust. He said non-fossil fuel sources now account for more than 54 percent of India’s installed electricity capacity, surpassing the earlier target. Mr Yadav said India ranks third globally in renewable energy installed capacity and is the world’s second-largest solar growth market. Mr. Yadav added that these achievements demonstrate that economic growth and determined climate action can progress together.

On wildlife conservation, the Minister said India’s efforts are not limited to protecting individual animals but are aimed at safeguarding the entire ecological balance. He said the populations of key species, including tigers, lions and elephants, have increased significantly, while efforts are also being intensified to conserve vultures and the Great Indian Bustard. Mr. Yadav also highlighted India’s efforts towards conservation and restoration of forests, grasslands and wetlands.

**(Byte - Bhupender Yadav)**

The two-day conference is being organised by the National Green Tribunal. It has brought together environmental experts, judges of the

Supreme Court and High Courts, and District Court judges. It will also bring together eminent judges and judicial representatives from 17 countries. The Conference will provide a platform to exchange judicial approaches, scientific knowledge, environmental governance practices and institutional experiences. During the conferene, participants will discuss key environmental and climate challenges including gaps in policy formulation, implementation and enforcement. The conference will also explore ways to strengthen environmental governance and institutional cooperation.

**<><>DIPENDRA/AKSHIT/1135**

**SANJIO DP-I 19.09.2026**

**RURAL DEVELOPMENT-DDU GKY 2.0**

The Ministry of Rural Development will begin training nearly 34 thousand rural youth under Deen Dayal Upadhyaya- Grameen Kaushalya Yojana - 2.0 across most State and Union Territories from next month. Preparedness for the commencement of training batches was reviewed with 14 States and UTs, including Bihar, Madhya Pradesh, Rajasthan, West Bengal, Himachal Pradesh and Tamil Nadu in the first phase. The Ministry said that over three lakh 57 thousand rural youth will be trained by 31st of December next year.

Deen Dayal Upadhyaya- Grameen Kaushalya Yojana is a Centrally Sponsored Scheme for poor rural youth providing placement linked skill training. The duration of the training varies from three to 12 months. The Ministry highlighted that the Deen Dayal Upadhyaya- Grameen Kaushalya Yojana 2.0 Integrated Portal is equipped to facilitate end-to-end project life cycle, promoting greater efficiency, transparency and digital monitoring.

**<><>RISHU/DIPENDRA/1117**

**REV HAL AIRCRAFT-RAJNATH**

The Public Sector Aviation Manufacturer, Hindustan Aeronautics Limited (HAL) today handed over Light Combat Aircraft, Tejas Final Operational Clearance Twin Seater Trainers and HTT 40 Basic Trainer Aircraft to the Indian Air Force in Bengaluru today. **Defence Minister Rajnath Singh and Civil Aviation Minister K. Rammohan Naidu attended the handing over ceremony**. HAL handed over two Light Combat Aircraft, Tejas Final Operational Clearance Twin Seater Trainer

aircraft to Indian Air Force. It also handed over four Dhruv Next Generation helicopters to Pawan Hans Limited, a public sector undertaking. HAL also **delivered** the first HTT-40 basic trainer aircraft to the Indian Air Force. The Defence Minister named the aircraft 'Ankur'.

**Speaking at the event, Defence Minister Rajnath Singh called for greater self-reliance in aerospace technology. He expressed confidence that India will emerge as a global player in the sector. Mr. Singh appreciated Hindustan Aeronautics Limited's efforts to indigenise defence and civil aviation technologies. However, he said delays in project deliveries remain a matter of concern. He noted that delays increase costs, make technologies outdated and may force the country to depend on imports. The Defence Minister called upon young engineers and designers to take up the challenge of developing future technologies and helping India secure a leading position globally. He also said the public and private sectors should work as partners, rather than competitors. Mr. Singh said India's defence production and exports have grown significantly. He highlighted ongoing work on the AMCA fifth-generation fighter aircraft, LCA Mark II and aircraft engines as part of efforts to make the country self-reliant.**

**In his address, Civil Aviation Minister K. Rammohan Naidu said the Make in India and Innovate in India initiatives are creating a strong manufacturing ecosystem. He said this progress has helped India advance in areas such as semiconductors and move towards capabilities ranging from chips to ships. Mr. Naidu welcomed HAL's entry into the civil aviation sector. He said the Dhruv Next Generation helicopter could support offshore operations and improve connectivity under the UDAN scheme. He also said the production of aircraft such as SARAS, HANSA and Dornier would strengthen India's civil aviation capabilities.**

**SANJIO : PAWAN DP-I 19.09.2026**

**ASSAM - ZUBEEN ANNIVERSARY**

Assam is remembering iconic singer, composer, and cultural figure Zubeen Garg on his first death anniversary today. Various events and programmes are being organized across the state to pay tribute to the artist whose music continues to resonate with millions of people.

The state has also been observing a three-day Zubeen Divas since September 17. Thousands of admirers have gathered at Zubeen Kshetra in Sonapur near Guwahati, where the legendary singer was cremated, to offer their respects and celebrate his enduring legacy. During his 33-year musical career, Zubeen Garg recorded over 40,000 songs across nearly 40 languages and dialects, reflecting his remarkable versatility and wide appeal. Zubeen Garg passed away in Singapore on September 19, 2025. Widely regarded as one of Assam's most influential musical personalities, he left an indelible mark on Assamese music and culture through his contributions as a singer, composer, lyricist, actor, and filmmaker.

**<><><> RAKESH DOLEY/GUWAHATI/MAIL/1021**

**SJ MP-II 19.09.2026**

**TRUMP-RUSSIA SANCTIONS**

President Donald Trump has signed into law a sweeping sanctions package targeting Russian officials and key pillars of its economy that is meant to punish and pressure Moscow for its ongoing war against Ukraine. In the works for more than a year, the bill was passed earlier with large bipartisan margins: 86-11 in the Senate and 262-159 in the House. It is meant to starve Russian President Vladimir Putin of the resources Moscow needs to continue its war in Ukraine after invading its neighbor more than four years ago. It also directs Trump to impose up to 100% tariffs on the top five importers of Russian oil or natural gas, with an exception for countries that import less than 15% of Russia’s natural gas exports and have taken significant steps to reduce those imports.

**BIMAL/IANS/ 0720 HRS**

**SJ MP-I 19.09.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy Rainfall over Andaman and Nicobar Islands today. The weather agency predicted heavy rainfall over East Rajasthan, Odisha, Nagaland, Manipur, Mizoram, Tripura, Andhra Pradesh, Telangana, South Interior Karnataka, Tamil Nadu Puducherry, Karaikal, Kerala and Mahe. According to IMD thunderstorm accompanied with lightning may prevail over Gujarat, Madhya Pradesh, Chhattisgarh, Arunachal Pradesh, Assam, Meghalaya, North Interior Karnataka and Lakshadweep today.

**SHIVANG/0717 HRS**